




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
డిసెంబర్ 05 ,2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## రేవంత్ భారీ భూకుంభకోణం మేం వచ్చాక భూములు వెనక్కి తీసుకుంటాం: కేటీఆర్

**జీడిమెంట్ల పారిశ్రామికవాడలో పర్యటించిన కేటీఆర్ నేతృత్వంలోని నిజనిర్ధారణ బృందం**

**అనుముల రేవంత్ రెడ్డి కాదు.. అవినీతి కొండ అని విమర్శ**

**ఢిల్లీకి మూటలు పంపించే ప్రయత్నాన్ని అడ్డుకుంటామని వ్యాఖ్య**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5 లక్షల కోట్ల భూకుంభకోణానికి పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రస్తుతం తక్కువ ధరకు విక్రయించిన భూములను వెనక్కి తీసుకుంటామని, సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై ఆయన నేతృత్వంలోని బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల పారిశ్రామిక పార్క్‌లో

(మిగతా 2వ పేజీలో)

# అక్రమ సొమ్ము కోసం ఆ కుటుంబంలో గొడవలు : రేవంత్

**వారింట్లో పైసల పంచాయతీ తప్ప మరొకటి లేదన్న ముఖ్యమంత్రి**


**గ్రామాలకు నిధులు తెచ్చే వారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని సూచన**



బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఓ కుటుంబం ప్రజల సొమ్మును దోచుకుందని, ఇప్పుడు ఆ కుటుంబంలో అక్రమ సొమ్ము కోసం గొడవలు జరుగుతున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ కుటుంబాన్ని ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ లక్ష కోట్ల రూపాయలతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలేశ్వరంగా మారిందని ఎద్దేవా చేశారు. ఇప్పుడు బిడ్డ ఒక దిక్కు, కొడుకు ఒక దిక్కు, ఆయన ఎక్కడ పడుకున్నారో ఎవరికీ తెలియదని కేసీఆర్ కుటుంబాన్ని ఉద్దేశించి అన్నారు. ప్రజలను దోచుకున్న వారు బాగుపడినట్లు చరిత్రలో లేదని మండిపడ్డారు. ఈ రోజు నడుస్తున్న చరిత్ర కూడా అదేనని అన్నారు. ఇప్పుడు వారింట్లో జరుగుతోంది పైసల పంచాయితీ తప్ప మరొకటి కాదని అన్నారు.

**అలాంటి వారిని ఎన్నుకోండి**

ప్రస్తుతం తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్నాయని, మంత్రులతో మాట్లాడి గ్రామాలకు నిధులు తెచ్చే వారిని గెలిపించుకోండని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. గొడవలు సృష్టించే వారిని పక్కన పెట్టాలని అన్నారు. ఎన్నికల్లో కూడా అడ్డగోలుగా ఖర్చు పెట్టవద్దని, మీరు అలా ఖర్చు పెడితే అంత ఆదాయం కూడా రాదని అన్నారు. నిధులు ఇస్తామని, గ్రామాలను అభివృద్ధి చేసుకోండని సూచించారు. కేంద్రం వద్దకు తాము వెళ్లి నిధులు తెచ్చుకున్నట్లు, సర్పంచ్‌లు కూడా మంత్రుల వద్దకు వెళ్లి నిధులు తెచ్చుకోగలగాలని అన్నారు. మంచివారిని ఎన్నుకోండి.. నిధులిచ్చే బాధ్యత మాదే అన్నారు. విద్యార్థులు కూడా ఎన్నికలు అంటూ తిరగవద్దని, బాగా చదువుకుని, ఐపీఎస్, ఐఏఎస్, డాక్టర్లు కావాలని అన్నారు. అప్పుడే ఈ రేవంతన్న సంతోషంగా ఉంటాడని అన్నారు.



## పుతిన్‌కు స్వాగతం పలకడం ఆనందంగా ఉంది: ప్రధాని మోదీ

**రెండ్రోజుల పర్యటన కోసం భారత్‌కు రష్యా అధ్యక్షుడు పుతిన్**

**విమానాశ్రయంలోనే పుతిన్‌కు స్వయంగా స్వాగతం పలికిన ప్రధాని మోదీ**

**23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో పాల్గొననున్న ఇరువురు నేతలు**

**రక్షణ, వాణిజ్యం, ఇంధన రంగాలపై కీలక ఒప్పందాల రూపకల్పన**

**కాలపరీక్షకు నిలిచిన మన స్నేహబంధం అంటూ మోదీ ట్వీట్**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండు రోజుల కీలక పర్యటన కోసం గురువారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్నారు. ఈ పర్యటనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి స్వయంగా విమానాశ్రయానికి వెళ్లి పుతిన్‌కు సాదరంగా స్వాగతం పలికారు. ఇద్దరు నేతలు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని, ఒకరినొకరు పలకరించుకున్నారు. అనంతరం ఒకే వాహనంలో విమానాశ్రయం నుంచి బయలుదేరి వెళ్లడం ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన స్నేహబంధానికి నిదర్శనంగా నిలిచింది. ఈ ప్రత్యేక స్వాగతంపై ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "నా మిత్రుడు, అధ్యక్షుడు పుతిన్‌కు స్వాగతం పలకడం ఎంతో

(మిగతా 2వ పేజీలో)

## ఎన్నికల ప్రక్రియ, రిజర్వేషన్‌లలో జోక్యం చేసుకోలేం: తెలంగాణ హైకోర్టు

**రిజర్వేషన్‌లపై దాఖలైన ఆరు పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు**

**పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్‌లలో జోక్యం చేసుకోలేమని స్పష్టీకరణ**

**సంబంధిత కులానికి చెందిన వ్యక్తులు లేకపోతే ఎన్నికలు నిర్వహించబోమన్న ఎన్నికల సంఘం**

## తెలంగాణ స్విమ్మర్లకు 4 పతకాలు






## 2 విమానాలకు బాంబు బెదిరింపు

**అహ్మదాబాద్‌కు మదీనా విమానం మళ్లింపు**

**సురక్షితంగా ల్యాండైన షార్జా విమానం**



## 7న కాంగ్రెస్ రెండేళ్ల వైఫల్యాలపై మహాధర్నా

**::: బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు**

హైదరాబాద్: ఈ నెల 7న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇందిరాపార్కు వద్ద.. కాంగ్రెస్ రెండేళ్ల పాల నా వైఫల్యాలపై 'గల్లంతైన గ్యారంటీలు – నెరవేరని వాగ్దానాలు, ప్రజా వంచనకు రెండేళ్లు' నినాదంతో మహాధర్నా నిర్వహిస్తున్నట్టు బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు వెల్ల డించారు. హిల్ట్ పాలసీ, జీహెచ్ఎంసీలో పురపాలికల విలీనం, మొత్తంగా పాలనా వైఫ ల్యాలను ఎండగట్టేలా దీనిని చేపడుతున్నా మన్నారు. ఈ ధర్నాలో భాగంగా.. ప్రభు త్వానికి వ్యతిరేకంగా చార్జిషీట్ విడుదల చేస్తా మని తెలిపారు. ఆయన గురువారం బీజేపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నెరవేర్చని హామీల చిట్టాను ప్రజల ముందు పెడతామన్నారు. పంచాయతీ ఎన్నికల కార ణంగా... ఈ ధర్నా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం లేదని, గ్రేటర్ పరిధిలోని 8 జిల్లాల్లోనే దీనిని నిర్వహిస్తున్నామన్నారు. కాగా, రాంచందర్‌రావును సినీనటుడు శుభలేఖ సుధాకర్ కలిసి ఎస్పీ బాలసుబ్ర హ్మణ్యం విగ్రహావి ష్కరణ కార్యక్రమానికి ఆహ్వానించారు.

## అమెరికా నుంచి 18,822 మంది భారతీయుల బహిష్కరణ: కేంద్రం

**2009 నుంచి ఇప్పటివరకు 18,822 మంది భారతీయులను బహిష్కరించిన అమెరికా**

**ఈ ఏడాదిలోనే 3,258 మందిని వెనక్కి పంపినట్లు వెల్లడి**

**రాజ్యసభలో వివరాలు తెలిపిన విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్**

**బహిష్కరణల వెనుక మానవ అక్రమ రవాణా కీలక కారణమన్న మంత్రి**



2009 నుంచి ఇప్పటివరకు 18,822 మంది భారత పౌరులను అమెరికా తమ దేశం నుంచి బహిష్కరించిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీరిలో ఈ ఏడాది (2025) జనవరి నుంచి ఇప్పటివరకు 3,258 మందిని

(మిగతా 2వ పేజీలో)



## వ్యవస్థను అపహాస్యం చేయడమే

**16 ఏళ్లుగా యాసిడ్ దాడి కేసు పెండింగ్‌లో ఉండటంపై సుప్రీం వ్యాఖ్య**

న్యూఢిల్లీ: హైకోర్టుల్లో యాసిడ్ దాడి కేసుల విచారణలో జరుగుతున్న జాప్యంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ వైఖరి వ్యవస్థను అపహాస్యం చేయడమేనంటూ తప్పుబట్టింది. పెండింగ్‌లో ఉన్న యాసిడ్ దాడి కేసుల వివరాలను నాలుగు వారాల్లోగా తమ ముందుంచాలని అన్ని హైకోర్టులకు ఆదేశాలు జారీ చేసింది. యాసిడ్ దాడి కేసుల సత్వరణ విచారణ కోసం ప్రత్యేక కోర్టుల ఏర్పాటు విషయం కూడా తమ పరిశీలనలో ఉందని తెలిపింది. యాసిడ్ దాడుల బాధితులను దివ్యాంగుల జాబితాలో చేర్చి వారికి సంక్షేమ పథకాలను వర్తింప జేసేలా కేంద్రాన్ని ఆదేశించాలంటూ షహీన్ మాలిక్ అనే బాధితురాలు వేసిన పిల్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్

# పుతిన్‌కు స్వాగతం పలకడం ఆనందంగా ఉంది: ప్రధాని మోదీ

ఆనందంగా ఉంది. ఆయనతో జరగబోయే సమావేశాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. భారత్-రష్యా స్నేహం కాలపరీక్షకు నిలిచింది, ఇది మన ప్రజలకు ఎంతో మేలు చేసింది" అని పేర్కొన్నారు. గురువారం రాత్రి ప్రధాని మోదీ తన అధికారిక నివాసమైన లోక్ కల్యాణ్ మార్గ్‌లో పుతిన్‌కు ప్రైవేట్ విందు ఏర్పాటు చేశారు. గత ఏడాది మాస్కో పర్యటనలో పుతిన్ కూడా మోదీకి ఇదే తరహాలో ఆతిథ్యం ఇచ్చారు. 2022లో ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైన తర్వాత పుతిన్ భారత్‌కు రావడం ఇదే తొలిసారి. ఈ పర్యటన నేపథ్యంలో ఢిల్లీ వీధులన్నీ పుతిన్‌కు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన బ్యానర్లతో నిండిపోయాయి.శుక్రవారం జరగనున్న 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశం ఇరు దేశాల మధ్య సంబంధాలలో అత్యంత కీలకమైనది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో జరుగుతున్న ఈ సమావేశంలో రక్షణ సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. దీంతో పాటు వాణిజ్యం, ఇంధన భాగస్వామ్యం, శాస్త్ర సాంకేతిక రంగాలపై కూడా విస్తృతంగా చర్చించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా పలు కీలక ఒప్పందాలపై సంతకాలు జరగనున్నాయి. ఈ పర్యటన ఇరు దేశాల 'ప్రత్యేక మరియు విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని' మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.



## భారత్-రష్యా బంధం ఎవరికీ వ్యతిరేకం కాదు

**ఇరు దేశాల ప్రయోజనాలే మాకు ముఖ్యం**

**మోదీ బలమైన నాయకుడు.. ఒత్తిళ్లకు లొంగబోరు**

**ముడి చమురు కొనే హక్కు భారత్‌కు ఉండకూడదా? : పుతిన్**

న్యూఢిల్లీ: భారత్, రష్యా దేశాల మధ్య సంబంధ బాంధవ్యాలు ఏ ఒక్క దేశానికీ వ్యతిరేకం కాదని రష్యా అధ్యక్షుడు పుతిన్ తేల్చిచెప్పారు. జాతీయ ప్రయోజనాల కోసమే ఇరుదేశాలు కలిసికట్టుగా పని చేస్తున్నాయని, పరస్పరం సహకరించుకుంటున్నాయని వెల్లడించారు. తమ ప్రయోజనాల పరిరక్షణే రెండు దేశాల ధ్యేయమని ఉద్ఘాటించారు. భారత ఉత్పత్తులపై అమెరికా ప్రభుత్వం 50 సుంకాలు విధించడాన్ని ట్రంప్ పరోక్షంగా తప్పుపట్టారు. భారత్-రష్యా స్నేహాన్ని, అంతర్జాతీయ మార్కెట్లలో భారత్ ప్రాబల్యం పెరుగుతుండడాన్ని కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. రాజకీయ కారణాలతోనే భారత్‌కు అడ్డుకట్ట వేయాలన్న లక్ష్యంతో కృత్రిమ అవరోధాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. భారత పర్యటన నేపథ్యంలో పుతిన్ 'ఇండియా టుడే' వార్తా చానల్‌కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించినప్పటికీ భారత్‌తో తమ ఇంధన బంధం ఎలాంటి ప్రభావానికి లోను కాలేదని స్పష్టంచేశారు. ఎవరు ఎన్ని రకాలుగా ఒత్తిళ్లు పెంచినా తాను గానీ, మోదీ గానీ ఇతర దేశాలకు వ్యతిరేకంగా వ్యవహరించబోమని వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సొంత ఎజెండా, సొంత లక్ష్యాలు ఉన్నాయని చెప్పారు. తమకు మాత్రం సొంత ప్రయోజనాలే ముఖ్యమని ఉద్ఘాటించారు. భారత ప్రధాని మోదీ బలమైన నాయకుడు అంటూ పుతిన్ ప్రశంసల వర్షం కురిపించారు. ఒత్తిళ్లకు మోదీ సులువుగా లొంగబోరని చెప్పారు. మోదీ ప్రధానమంత్రిగా ఉన్నందుకు భారతీయులు గర్వించాలని పేర్కొన్నారు. ఉక్రెయిన్%-%రష్యా ఘర్షణపైనా పుతిన్ స్పందించారు. ఈ సంక్షోభానికి అమెరికా ప్రభుత్వం ఒక శాంతియుత పరిష్కార మార్గాన్ని సూచిస్తుందని తాను భావిస్తున్నట్లు తెలిపారు.

**చట్టబద్ధమైన హక్కులు కాపాడుకుంటాం..**

రష్యా నుంచి భారత్ ముడి చమురు కొంటున్నందుకు అమెరికా అభ్యంతరం వ్యక్తం చేయడాన్ని పుతిన్ ఖండించారు. రష్యా నుంచి చమురు కొనే హక్కు అమెరికాకు ఉన్నప్పుడు అదే హక్కు భారత్‌కు ఉండకూడదా? అని ప్రశ్నించారు. అమెరికా తమ దేశం నుంచి అణు ఇంధనం కొంటూనే ఉందని గుర్తుచేశారు. దాంతో అమెరికా అణు విద్యుత్ ప్లాంట్లతో ఉత్పత్తి జరుగుతోందని అన్నారు. పశ్చిమ దేశాల ఆంక్షల ప్రభావంతో రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఇండియా కొంత తగ్గించుకున్నట్లు చెప్పారు. ఇది స్వల్పంగానే ఉందని పేర్కొన్నారు. భారత్‌లో చమురు, పెట్రోలియం ఉత్పత్తుల వాణిజ్యం సజావుగానే సాగుతోందని, ఎలాంటి ఇబ్బందులు లేవని స్పష్టంచేశారు.

# వ్యవస్థను అపహాస్యం చేయడమే

## 16 ఏళ్లుగా యాసిడ్ దాడి కేసు పెండింగ్‌లో ఉండటంపై సుప్రీం వ్యాఖ్య

న్యూఢిల్లీ: హైకోర్టుల్లో యాసిడ్ దాడి కేసుల విచారణలో జరుగుతున్న జాప్యంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ వైఖరి వ్యవస్థను అపహాస్యం చేయడమేనంటూ తప్పుబట్టింది. పెండింగ్‌లో ఉన్న యాసిడ్ దాడి కేసుల వివరాలను నాలుగు వారాల్లోగా తమ ముందుంచాలని అన్ని హైకోర్టులకు ఆదేశాలు జారీ చేసింది. యాసిడ్ దాడి కేసుల సత్వరణ విచారణ కోసం ప్రత్యేక కోర్టుల ఏర్పాటు విషయం కూడా తమ పరిశీలనలో ఉందని తెలిపింది. యాసిడ్ దాడుల బాధితులను దివ్యాంగుల జాబితాలో చేర్చి వారికి సంక్షేమ పథకాలను వర్తింప జేసేలా కేంద్రాన్ని ఆదేశించాలంటూ షహీన్ మాలిక్ అనే బాధితురాలు వేసిన పిల్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చిల ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. రోహిణి కోర్టులో 2009లో బాధితురాలు షహీన్ మాలిక్ వేసిన కేసు 16 ఏళ్లుగా పెండింగ్‌లో ఉండటంపై ధర్మాసనం విస్మయం వ్యక్తం చేసింది. బాధితురాలు ధర్మాసనం ఎదుట స్వయంగా హాజరై తన వాదన వినిపించారు. తనపై జరిగిన యాసిడ్ దాడిపై ఇప్పటికీ విచారణ కొనసాగుతోందని తెలిపారు. 2013 వరకు కేసులో ఎలాంటి పురోగతి లేదని, ఇప్పటికి తుది దశకు చేరుకుందని ఆమె వివరించారు.'దేశ రాజధాని పరిస్థితులే ఇలాగుంటే బాధితుల గోడు పట్టించుకునేదెవరు..? ఈ పరిస్థితి మన వ్యవస్థకు, జాతికే సిగ్గుచేటు'అని తీవ్రంగా వ్యాఖ్యానించింది. ఈ కేసును సుమోటో తీసుకుంటున్నామని, విచారణ ఇకపై రోజువారీగా జరపాలని సీజేఐ సూర్యకాంత్ స్పష్టం చేశారు. అదే సమయంలో, యాసిడ్‌ను బలవంతంగా శరీరంలోకి ఇంజెక్షన్ చేసిన, తాపించిన ఘటనలు కూడా ఉన్నాయని బాధితురాలు షహీన్ మాలిక్ తెలిపారు. యాసిడ్ శరీరంలోకి వెళ్లిన బాధితులకు కృత్రిమ ఆహారాన్ని ట్యూబుల ద్వారా అందించేంతటి తీవ్ర పరిస్థితులున్నాయని, కొందరు అంగవికలురయ్యారని కూడా ఆమె పేర్కొన్నారు. ఇది విని సీజేఐ సూర్యకాంత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటివి కూడా జరిగినట్లు ఇప్పటి వరకు తమకు తెలియదన్నారు. అత్యంత ఘోరమైన, బాధితులపై తీవ్ర ప్రభావం చూపే ఇలాంటి దారుణాలపై ప్రత్యేక కోర్టుల్లో విచారణ జరపాల్సిన అవసరముందని పేర్కొన్నారు. 'ఇది వ్యవస్థను అపహాస్యం చేయడమే. ఇందుకు బాధ్యులైన వారిపై దయాదాక్షిణ్యాలు చూపించాల్సిన పనిలేదు. వారికి తగిన విధంగా శాస్తి చేయాల్సిందే'అని ఆయన వ్యాఖ్యానించారు. వివిధ హైకోర్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను నాలుగు వారాల్లోగా అందజేయాలని సంబంధిత రిజిస్ట్రార్ జనరల్స్‌ను ఈ సందర్భంగా ధర్మాసనం ఆదేశించింది. అదేవిధంగా, యాసిడ్ దాడుల బాధితులు సంక్షేమ పథకాలు పొందేందుకు వీలుగా ది రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజబిలిటీస్ చట్టం కింద వికలాంగుల నిర్వచనంలో చేర్చే విషయమై అభిప్రాయం తెలపాల్సిందిగా కేంద్రంతోపాటు డిపార్టుమెంట్ ఆఫ్ ఎంపవర్‌మెంట్ పర్సన్స్ విత్ డిజబిలిటీస్‌కు నోటీసులు జారీ చేసింది. ఈ అంశాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ధర్మాసనానికి తెలిపారు. అదే సమయంలో, రోహిణి కోర్టులో ఇన్నేళ్లపాటు ఈ కేసు పెండింగ్‌లో ఉండటానికి దారి తీసిన కారణాలపై వచ్చే వారం విచారణ చేపడతామని కూడా ధర్మాసనం ప్రకటించింది.



## మోదీ ప్రభుత్వంలో అభద్రతాభావం

**విదేశీ అతిథులు**

**ప్రతిపక్ష నేతను కలిస్తే భయమెందుకు:రాహుల్**



న్యూఢిల్లీ: నరేంద్ర మోదీ ప్రభుత్వంలో అభద్రతాభావం పెరిగిపోయిందని, అందుకే విదేశాల అధినేతలు, ప్రముఖులు మన దేశానికి వచ్చినప్పుడు ప్రతిపక్ష నాయకుడితో మాట్లాడొద్దంటూ వేడుకుంటోందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. విదేశాల అధ్యక్షులు, ప్రధానమంత్రులు భారత్‌లో పర్యటిస్తున్న సమయంలో ప్రతిపక్ష నాయకుడిని కలవడం ఒక సంప్రదాయమని గుర్తుచేశారు. ప్రధాని మోదీ గానీ, విదేశాంగ శాఖ గానీ ఈ సంప్రదాయాన్ని పాటించడం లేదని విమర్శించారు. రాహుల్ గాంధీ గురువారం పార్లమెంట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. అటల్ బిహారీ వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలో విదేశీ అతిథులు ప్రతిపక్ష నాయకుడిని కలిసి మాట్లాడే సంప్రదాయం చక్కగా కొనసాగిందని గుర్తుచేశారు. మోదీ అధికారంలోకి వచ్చిన పరిస్థితి మారిపోయిందని ఆక్షేపించారు.



## ఎడారిలో కూలిన అమెరికా యుద్ధ విమానం

ట్రోనా (యూఎస్): అమెరికా వైమానికి దళానికి చెందిన అత్యాధునిక యుద్ధ విమానం కాలిఫోర్నియా ఎడారిలో కూలిపోయింది. పైలట్ ముందుచూపుతో విమానం కుప్పకూలడానికి ముందే పారాచూట్ సహాయంతో సురక్షితంగా బయటపడ్డారు. యుద్ధ విన్యాసాల ప్రదర్శన స్క్వాడ్రన్ (థండర్‌బర్డ్స్)కు చెందిన యుద్ధ విమానం దక్షిణ కాలిఫోరనియాలోని ట్రోనా ఎయిర్‌పోర్ట్ సమీపంలో కూలిపోయిందనీ సైన్యం తెలిపింది. కానీ.. పైలట్ స్వల్ప గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని వెల్లడించింది. బుధవారం ఉదయం 10:45 గంటల ప్రాంతంలో శిక్షణలో ఉండగా ఎఫ్%-%16ఇ ఫైటర్ ఫాల్కన్ కూలిపోయిందని తెలిపింది. ఈ ప్రమాదంపై దర్యాప్తు నిర్వహిస్తున్నామని ఎయిర్‌ఫోర్స్ ఒక ప్రకటనలో తెలిపింది. నేవీకి చెందిన థండర్‌బర్డ్స్, బ్లూ ఏంజిల్స్ స్క్వాడ్రన్‌లోని ఫైటర్ జే ట్స్ యుద్ధ విన్యాసాలకు ప్రసిద్ధి. అతి సమీపంగా ఎగరడంలో శిక్షణ పొందినవి. దశాబ్దాలుగా ఉపయోగిస్తున్న విమానాలు పదుల సంఖ్యలో ప్రమాదాలకు గురయ్యాయి.

## రేవంత్ భారీ భూకుంభకోణం మేం వచ్చాక భూములు వెనక్కి తీసుకుంటాం: కేటీఆర్



పర్యటించింది. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, అనుముల రేవంత్ రెడ్డి కాదని, ఆయన అవినీతి అనకొండ అని విమర్శించారు. కోట్లాది రూపాయల భూకుంభకోణంపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజల కోసం, పరిశ్రమల కోసం కేటాయించాల్సిన భూములను రేవంత్ రెడ్డి ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములను అమ్మి లక్షల కోట్ల రూపాయలు దోచుకుని ఆ సొమ్మును ఢిల్లీకి తరలించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఢిల్లీకి నిధులు తరలించే ప్రయత్నాలను బీఆర్ఎస్ అడ్డుకుంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. గజం ధర రూ.లక్షన్నర పలుకుతుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.4,000కే అప్పగిస్తోందని ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ఒకచోట, హిల్ట్ పాలసీ పేరుతో మరొకచోట రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో పేదల గుడిసెలు కూల్చివేస్తున్నారని, కానీ పెద్దవాళ్లకు మాత్రం భూములు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు.

## ఎన్నికల ప్రక్రియ, రిజర్వేషన్‌లలో జోక్యం చేసుకోలేం: తెలంగాణ హైకోర్టు

**రిజర్వేషన్‌లపై దాఖలైన ఆరు పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు**

**పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్‌లలో జోక్యం చేసుకోలేమని స్పష్టీకరణ**

**సంబంధిత కులానికి చెందిన వ్యక్తులు లేకపోతే ఎన్నికలు నిర్వహించబోమన్న ఎన్నికల సంఘం**

తెలంగాణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా, ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్‌ల వ్యవహారంలో జోక్యం చేసుకోలేమని రాష్ట్ర హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు, రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్‌లకు వ్యతిరేకంగా దాఖలైన ఆరు పిటిషన్‌లపై విచారణ జరిపిన హైకోర్టు, ఈరోజు తీర్పును వెలువరించింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్‌లలో జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది. ఎస్సీ, ఎస్టీ జనాభా లేని ప్రాంతాల్లో సైతం ఆయా కులాలకు వార్డు మెంబర్లు, సర్పంచ్ రిజర్వేషన్లు కేటాయించారని పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం సర్పంచ్ రిజర్వేషన్లు కేటాయించడంలో పొరపాట్లు జరిగాయని వారు పేర్కొన్నారు. రిజర్వేషన్లు కేటాయించిన చోట సంబంధిత కులాల వ్యక్తులు లేకపోతే ఎన్నికలు నిర్వహించబోమని ఎన్నికల సంఘం కోర్టుకు తెలియజేసింది. ఎన్నికల సంఘం చేసిన వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. అనంతరం పిటిషన్లపై విచారణను ముగించింది.

## 2 విమానాలకు బాంబు బెదిరింపు

**అహ్మదాబాద్‌కు మదీనా విమానం మళ్లింపు**

**సురక్షితంగా ల్యాండైన షార్జా విమానం**

శంషాబాద్ (హైదరాబాద్): శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ కావల్సిన రెండు వేర్వేరు విమానాలను బాంబులతో పేల్చివేస్తామని ఆర్‌జీఐఏ కస్టమర్ సపోర్ట్‌కు వచ్చిన మెయిల్స్ భద్రతాధికారులను ఉరుకులు పరుగులు పెట్టించాయి. ఎయిర్‌పోర్టు వర్గాలు తెలిపిన వివరాలివి. గురువారం తెల్లవారుజామున 3 గంటలకు మదీనా నుంచి బయలుదేరిన ఇండిగో 6ఈ వి మానం ఉదయం 8 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ కావల్సి ఉంది. ఉదయం 5 గంటలకు ఆర్‌జీఐఏ కస్టమర్ సపోర్ట్‌కు వచ్చిన మెయిల్‌లో.. మదీనా విమానం శంషాబాద్ ఎ యిర్‌పోర్టులో ల్యాండ్ అవుతున్నప్పుడు మానవ బాంబుతో పేల్చివేస్తామని హెచ్చరించారు. దీంతో అధికారులు మార్గమధ్యలో ఉన్న మదీనా వి మానాన్ని అహ్మదాబాద్ విమానాశ్రయానికి మళ్లించి క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.మధ్యా హ్నం 2 గంటల సమయంలో మరోమారు ఆర్‌జీఐఏ కస్టమర్ సపోర్ట్‌కు 6ఈ%-%1422 షార్జా నుంచి వచ్చే విమానాన్ని బాంబుతో పేల్చివేయనున్నట్లు మెయిల్ రావ డంతో.. అధికారులు వెంటనే బాంబు థ్రెట్ అసెస్‌మెంట్ కమిటీ ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఎట్టకేలకు విమానం 3.10 గంటలకు శంషాబాద్ విమానాశ్రయంలోనే సురక్షితంగా ల్యాండైంది. ఈ మేరకు జీఎంఆర్ భద్రతాధికారులు ఆర్‌జీఐఏ ఔట్‌పోస్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## తెలంగాణ స్విమ్మర్లకు 4 పతకాలు

హైదరాబాద్: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్‌ఐ) జాతీయ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ స్విమ్మర్లు నాలుగు పతకాలు సాధించారు. న్యూఢిల్లీలో జరుగుతున్న ఈ పోటీల్లో అండర్%-%19 బాలుర విభాగంలో సుహాస్ ప్రీతమ్ 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో స్వర్ణ పతకం గెలిచాడు. సుహాస్ 2 నిమిషాల 06.28 సెకన్లలో రేసును ముగించి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. కేరళ తరఫున బరిలోకి దిగిన ఆంధ్రప్రదేశ్ స్విమ్మర్ మొంగం తీర్థు సామ (2ని:11.24 సెకన్లు) కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నాడు. అండర్%-%19 బాలుర 400 మీటర్ల వ్యక్తిగత మెడ్లేలో తెలంగాణకు చెందిన ధూళిపూడి వర్షిత్ (4ని:40.41 సెకన్లు) రజత పతకం సంపాదించాడు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మొంగం తీర్థు సామ (4ని:39.85 సెకన్లు) స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. అండర్%-%17 బాలుర 50 మీటర్ల బటర్‌ఫ్లయ్‌లో తెలంగాణకు చెందిన ఇషాన్ దాస్ (25.93 సెకన్లు) రజతం, గౌతమ్ శశివర్ధన్ (26.25 సెకన్లు) కాంస్యం సాధించారు.

## అమెరికా నుంచి 18,822 మంది భారతీయుల బహిష్కరణ: కేంద్రం

వెనక్కి పంపినట్లు తెలిపింది. ఇవాళ రాజ్యసభలో అడిగిన ఓ ప్రశ్నకు విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.మంత్రి అందించిన వివరాల ప్రకారం.. 2023లో 617 మంది, 2024లో 1,368 మంది భారతీయులను అమెరికా బహిష్కరించింది. ఈ ఏడాది వెనక్కి వచ్చిన 3,258 మందిలో 2,032 మంది (సుమారు 62.3 శాతం) సాధారణ కమర్షియల్ విమానాల్లో రాగా, మిగిలిన 1,226 మందిని (37.6 శాతం) యూఎస్ ఇమ్మిగ్రేషన్ అధికారుల ప్రత్యేక చార్టర్ విమానాల్లో భారత్‌కు పంపించారు.ఈ బహిష్కరణల వెనుక మానవ అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్) కీలక కారణంగా ఉందని జైశంకర్ సభకు వివరించారు. దీనిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)తో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విచారణ జరుపుతున్నాయని, పంజాబ్‌లో ఈ తరహా కేసులు అత్యధికంగా నమోదయ్యాయని తెలిపారు.ఎన్ఐఏ ఇప్పటివరకు 27 మానవ అక్రమ రవాణా కేసులు నమోదు చేసి, 169 మందిని అరెస్ట్ చేసిందని మంత్రి పేర్కొన్నారు. 132 మందిపై ఛార్జ్‌షీట్లు దాఖలు చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది ఆగస్టు 7న హర్యానా, పంజాబ్‌లో ఇద్దరు కీలక ట్రాఫికర్లను, అక్టోబర్ 2న హిమాచల్ ప్రదేశ్‌లో మరో ఇద్దరిని ఎన్ఐఏ అరెస్ట్ చేసిందని జైశంకర్ వివరించారు.



## గానుగమర్ల గ్రామపంచాయతీలో రెండు వార్డులు ఏకగ్రీవం

కల్వకుర్తి కడ్తాల్ డిసెంబర్ 4 వార్త మిర్రర్ ప్రతినిధి:-కడ్తాల్ మండలంలోని గానుగమర్ల గ్రామపంచాయతీలో ఎల్ హెచ్ పి హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుండి ఒకటో, రెండో వార్డులు ఏకగ్రీవమయ్యాయి. ఒకటో వార్డు నేనావత్ అఖిల ఏకగ్రీవం కాగా రెండో వార్డ్ నుండి శ్రీను నాయక్ ఏకగ్రీవమయ్యారు. నామినేషన్ విత్ డ్రా డేట్ ఇంకా ఉన్నా ముందుగానే ప్రత్యర్థి అభ్యర్థులను విత్ డ్రా చేపించి బీఆర్ఎస్ అభ్యర్థులను ఏకగ్రీవ చేశారు. ఏకగ్రీవ అయినా అభ్యర్థులను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్ నాయకులు పాండు నాయక్ శంకర్ నాయక్ శీను నాయక్ లక్ష్మణ్ నాయక్ భీమన్ నాయక్ జగన్ నాయక్ కిషన్ రాజు నవీన్ రంగా నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఉప్పల వెంకటేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆవోప సభ్యులు

కల్వకుర్తి డిసెంబర్ 4 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి ఆవోప సభ్యులు సామాజిక సేవలో అగ్రగామిగా నిలుస్తున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఆవోప చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంఘ సేవపై వివరాలు అందజేసి భవిష్యత్తు సేవా ప్రణాళికలకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగాఉప్పల ట్రస్ట్ నిర్వర్తిస్తున్న సేవా కార్యక్రమాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆవోప అధ్యక్షుడు కలిమిచర్ల రాఘవేందర్, ప్రధాన కార్యదర్శి యాద శోభన్ బాబు, ఆర్థిక కార్యదర్శి కల్వ ఆంజనేయులు, సీనియర్ సభ్యులు వీరబొమ్ము గౌరయ్య, పోల రాజేంద్రప్రసాద్, పాలుట్ల జంగయ్య, బిల్లకంటి వెంకటేష్ పాల్గొన్నారు.

## కాబోయే సర్పంచ్ లు ఊరికో గ్రంథాలయం నెలకొల్పాలి - జ్ఞాన తెలంగాణ నిర్మించాలి..

### విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 04

తెలంగాణ వ్యాప్తంగా జరగబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు గ్రామాల్లోని యువతి,యువకుల కోసం ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయాలని,ఓటర్లను మద్యం మత్తులో ముంచకుండా విజ్ఞానాన్ని పంచే పుస్తకాలను పంచాలని,యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా గంజాయి రహిత గ్రామంగా తీర్చి దిద్దాలని ,మద్యపాన నియంత్రణ చేయాలని ,స్థానిక పరిశ్రమల్లో ఉద్యోగాల కల్పనలో చొరవ,కాలుష్య నియంత్రణ కు ప్రణాళికతో కూడిన చర్యలు మరియు ప్రజా సంక్షేమం కోసం గ్రామాల్లో ఉన్న కోతుల బెడదకు తగిన చర్యలు తీసుకుంటామని తమ మేనిఫెస్టోలో రూపొందించాలని, విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ సూచించారు.కాబోయే సర్పంచ్ లు తమ గ్రామాల్లో గ్రంథాలయం ఏర్పాటుకు ముందుకు వస్తే విపంచి ఫౌండేషన్ బృందం ద్వారా పుస్తకాలు, ఫర్నీచర్ అందిస్తామని ఊరికో గ్రంథాలయం ఏర్పాటు చేస్తే జ్ఞాన తెలంగాణ నిర్మితమవుతుందని, 'వట్టికోట' కల సాకారమవుతుందని ,ఆసక్తి గలవారు 9010324446 నెంబర్ ను సంప్రదించాలని అన్నారు.



## మారబోయిన రవి యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం, 106వ డివిజన్‌లో సీనియర్ బీఆర్ఎస్ నాయకురాలు అనిత ఆధ్వర్యంలో పాపి రెడ్డి కాలనీ నుండి కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ చేరిన వారికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోని ఆహ్వానించారు.మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఏమీ చేయడంలేదు, కేవలం కుల రాజకీయాలు మరియు హిందూ-ముస్లిం అల్లర్లను ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. గత పదేళ్లలో కెసిఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ సాధించిన అభివృద్ధిని చూస్తూ, కాంగ్రెస్ కార్యకర్తలు తమ పార్టీ నాయకులు వాగ్దానాలు నెరవేర్చకపోవడం వల్ల బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. అలాగే, రవి యాదవ్ రైతు భరోసా, దళిత బంధు, కళ్యాణ్ లక్ష్మి, రుణమాఫీ, విద్యార్థులకు స్కూటీ వంటి పథకాల ద్వారా రాష్ట్ర అభివృద్ధి కొనసాగుతుందని, మహిళల భారీ చేరికలు మహిళా సాధికారతకు ఒక ఉదాహరణని చెప్పారు.ఈ కార్యక్రమంలో కె.ఎన్. రాములు, వెంకట్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, నవీన్ గౌడ్, మున్నా, సాయి నందన్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, రాజు చారి, శ్రీశైలం యాదవ్, జి. నాగమణి, బేబీ దేవి, వహీదా బేగం, సహేనాజ్ బేగం, సంగీత్, నాశ్రీన్ బేగం, విజయలక్ష్మి తదితర సీనియర్ నాయకులు, స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జాప్యం లేకుండా సీఎంపిఎఫ్ సేవలు

### -సీఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ కే గోవర్ధన్-




మందమర్రి డిసెంబర్ 4: వార్త మిర్రర్ ప్రతినిధి ఉద్యోగులకు జాప్యం లేకుండా సీఎంపిఎఫ్ సేవలను త్వరగా అందించేందుకు కృషి చేస్తున్నామని సీఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ కే గోవర్ధన్ తెలిపారు. గురువారం ఏరియా లోని జిఎం కార్యాలయంలో జిఎం ఎన్ రాధాకృష్ణ అధ్యక్షతన సీఎంపిఎఫ్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ గోవర్ధన్ మాట్లాడుతూ, సీఎంపీఎఫ్ పెన్షన్లకు సంబంధించిన లావాదేవి లు అన్నీ సి కేర్స్ పోర్టల్ తో మాత్రమే జరుగుతున్నట్లు తెలిపారు. అదే విధంగా




కొత్తగా సీఎంపీఎఫ్ పెన్షన్ కి సంబంధించిన క్లెయిమ్స్ త్వరగా పూర్తి చేయడానికి ప్రయాస అనే పద్ధతిని తీసుకు వచ్చామన్నారు. బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్ గా సీఎంపిఎఫ్ పెన్షన్ కు సంబంధించిన క్లైమ్ లు చెల్లింపు చేస్తున్నామన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సీఎంపీఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చునని తెలిపారు. కార్మికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, ఈ ప్రయాస్ విధానంతో సీఎంపీఎఫ్, పెన్షన్ నకు సంబంధించిన సమస్యలు లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తూ, చర్యలు తీసుకున్న అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం జివెల్ ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి శంకర్, సీఎంపిఎఫ్ రీజనల్ కార్యాలయ సిబ్బంది, అన్ని గనుల సంక్షేమ అధికారులు, క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొయ్యలగూడెం గ్రామ సర్పంచిగా నామినేషన్ వేసిన కరిమికొండ స్వప్న అశోక్..

**మీ ఆశీర్వాదం కావాలి, నన్ను దీవించండి**

**రెండు సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధులు లేక గ్రామంలో అస్తవ్యస్తంగా అభివృద్ధి**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 4, చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన బిజెపి అభ్యర్థినీ నేడు గ్రామ సర్పంచిగా నామినేషన్ వేసిన కరిమికొండ స్వప్న అశోక్. గురువారం ఉదయం 11 గంటలకు కొయ్యలగూడెం గ్రామ ప్రజలు మరియు అభిమానులతో కలిసి గ్రామ పురవీధుల గుండా తిరుగుతూ, అభిమానులను



పలకరిస్తూ,డప్పు వాయిద్యాలతో అట్టహాసంగా స్థానిక గ్రామపంచాయతీలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా కరిమికొండ స్వప్న అశోక్ మాట్లాడుతూ..కొయ్యలగూడెం గ్రామంలో గత ఏడు సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులు లేక అభివృద్ధి ఎక్కడికక్కడ కుంటుపడి అస్తవ్యస్తంగా ఉన్నది అని, నాకు సర్పంచిగా ఈసారి అవకాశం కల్పిస్తే గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను తీసుకువచ్చి, ప్రతి వాడలో వీధి దీపాలను అమర్చి మా కొయ్యలగూడెం గ్రామాన్ని విద్యుత్ కాంతులతో మెరిసే విధంగా తీర్చిదిద్దుతానని, గ్రామ ప్రజలు ఈసారి నాకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు..

# సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్‌పై లోక్‌సభలో చర్చ

### -కనీస పెన్షన్ 10000/- అమలు చేయాలని డిమాండ్-



మందమర్రి డిసెంబర్ 4: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణి రిటైర్డ్ కార్మికులు ఎదుర్కొంటున్న పెన్షన్ సమస్య మరోసారి లోక్‌సభలో ప్రస్తావనకు వచ్చింది. పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ పార్లమెంట్‌లో మాట్లాడుతూ, పెన్షన్ వ్యవస్థను తక్షణమే పునర్వ్యవస్థీకరించాలని కేంద్రాన్ని కోరారు.మాజీ కార్మిక, గనుల శాఖ మంత్రి కాకా వెంకటస్వామి ప్రవేశపెట్టిన పెన్షన్ పథకం అమలులో తీవ్ర లోపాలు ఉన్నాయని ఎంపీ గుర్తుచేశారు. 30%-%35 సంవత్సరాలు గడిచినా పెన్షన్ మొత్తాలు పెరగకపోవడం అన్యాయం అని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం రిటైర్డ్ కార్మికులకు నెలకు 500 నుండి 1000 రూపాయల మధ్యనే పెన్షన్ అందుతున్నదని, ఇది కుటుంబ పోషణకు ఏమాత్రం సరిపోదని అన్నారు.గతంలో సింగరేణి కార్మిక సంక్షేమ నిధికి టన్నుకు 20 రూపాయలు కేటాయించినప్పటికీ పెన్షన్ రివిజన్ జరగకపోవడం ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు. రోజు వారి ఖర్చులు భారీగా పెరిగిన ఈ పరిస్థితుల్లో కనీసం 10,000




రూపాయల పెన్షన్ నిర్ధారించడం తప్పనిసరి అని డిమాండ్ చేశారు.న్యాయం కోసం రిటైర్డ్ కార్మికులు కోర్టు మార్గం అనుసరించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, కార్మికుల సమస్యపై స్పష్టమైన చర్యలు తీసుకోవాలని స్పీకర్ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు యథార్థ న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఎంపీ స్పష్టంచేశారు.

# అయ్యప్ప స్వాములకు నిత్యం అన్న సంతర్పణ కార్యక్రమం..

**అన్న సంతర్పణ నిర్వాహకులు.. తోర్పునూరి నర్సింహ గౌడ్**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 04

చౌటుప్పల్ మండల కేంద్రంలోని వలిగొండ రోడ్డు లొని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో అయ్యప్ప స్వామి నిత్య అన్న సంతర్పణ కార్యక్రమములో బాగంగా అయ్యప్ప స్వామి మలాదరులకు అన్నదానం కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది. 25వ.రోజు అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించిన నార్సింగ్ సతీష్ - రజిత కూతురు ప్రహర్ని,కుమారుడు జీవనసాయి పుట్టిన రోజు సందర్భంగా మరియు మెడిశేటి సతీష్- సాయి ప్రసన్న పెళ్లిరోజు సందర్భంగా కూతురు సహస్ర ,కుమారుడు ప్రణవ్ గార్లు అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించడం వారి పూర్వ జన్మ సుకృతం అని అదృష్టంగా భావించారు..వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలి అని అయురూ ఆరోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలి అని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు మరియు శివదీక్ష మాలదారులు కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో అన్న సంతర్పణ



నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్ సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్, చెవగొని మహేష్ గౌడ్, కళ్ళెం నాగరాజు గౌడ్,వరగంటి వెంకటేష్ గౌడ్,మారగొని గణేష్, స్వాములు పోల్దాస్ రాజు,చెరుకు రాము గౌడ్, మారగోని దాసరి మురళిస్వామి,వంగూరి శ్రీను, చెవగొని గణేష్ గౌడ్, కల్యాణ్ స్వామి, మార్గం శేఖర్,బందారాపు శివగౌడ్,అందొజు సన్నిధ్ చారి,అప్పిడి శేఖర్ రెడ్డి, బోడిగే భానుగౌడ్, చెరుకు చైతన్న, చందుగౌడ్,తోర్పునూరి



సాయి,సాయిలుగౌడ్ శివ ప్రసాద్ గౌడ్,ఆలయం కమిటి మెంబెర్స్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రియల్ ఎస్టేట్స్ వ్యాపారులు పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు...

# పిల్లలకు బ్రెడ్లు చాక్లెట్లు, స్వీట్లు పంపిణీ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 04

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో భవాని యూత్ ఆధ్వర్యంలో పాలకూర్ల మంజుల 13 వ వర్ధంతి సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు బ్రెడ్లు చాక్లెట్లు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా భవాని యూత్ గౌరవ సలహాదారులు, బిజెపి మాజీ మున్సిపల్ అధ్యక్షులు ఉడుగు వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ భవాని యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో భవాని యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు వరగంటి రాజేందర్ గౌడ్,అధ్యక్షులు వరగంటి మహేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు మరుపాక శ్రీశైలం గౌడ్, చింతల తిరుమల్, కోక వినోద్, అంగన్వాడి టీచర్ కాసాని అయిలమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మర్రిచెట్టు తాండ సర్పంచ్ గా జై లాల్ నాయక్ ఏకగ్రీవం

### ఏకగ్రీవం చేసిన చేసిన తండా పెద్దలకు కృతజ్ఞతలు



దేవరకొండ డిసెంబర్ 04 వార్త మిర్రర్ :మర్రిచెట్టు తండా గ్రామపంచాయతీ పెద్దలకు నాయకులకు యువకులకు, మహిళా మణులందరికీ గ్రామ ప్రజల యొక్క పేరు పేరున నా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు జై లాల్ నాయక్ తెలిపారు.నన్ను ఆదరించి అభిమానించి గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో నన్ను గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మీకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను ఐదు సంవత్సరాలు పూర్తిగా నాశక్తుల సేవలను అందిస్తాను మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఐదు సంవత్సరాలు మీయొక్క సహకారంతో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని మాటిస్తూ మీ అందరికీ ధన్యవాదములు నా ఏకగ్రీయ సర్పంచ్ ఎన్నికకు సహకరించిన తండా మాజీ సర్పంచ్ ని నేనావత్ శ్రీను నాయక్,మాజీ ఉపసర్పంచ్ చిన్న నాయక్, గ్రామ పెద్ద నాయక్ శివ నాయక్,నా దైవ సామానులైన నేనావత్ కిషన్ బావొజీ ,బిచ్య, పాండు, నార్య, లక్య, బిక్య, తావున, సుఖ్య,దేశ్య, లచ్య, రమేష్, గ్రామ పెద్దలందరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి ఎమ్మెల్యే బాలునాయక్





దేవరకొండ డిసెంబర్ 04 వార్త మిర్రర్::ఈనెల 6న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవరకొండ పర్యటన సందర్భంగా సభ ఏర్పాట్లను జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ ఎలా అభివృద్ధి చేస్తుందో దేవరకొండ నియోజకవర్గం కూడా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి కోరనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి ఎమ్మెల్యే బాలునాయకులు చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పాలన ప్రజలు ప్రేమతో స్వీకరిస్తున్నారని వారు చెప్పారు. శ్రీశైలం స్వరంగ మార్గాన్ని మూడు సంవత్సరాల పూర్తి చేసుకొని జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు, అందుతుందని మంత్రి చెప్పారు. ఇదే దేవరకొండలో పదేండ్లు పాలన చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుర్చీ వేసుకొని నక్కలగండిని పూర్తి చేసి నల్లగొండ జిల్లాని సస్యశ్యామలం చేస్తానని చెప్పిన పెద్దాయన టెంకడు మట్టి కూడా తీయలేదని మంత్రి అన్నారు. ఎనిమిది వేల కోట్లు ఆదాయం ఆర్టీసీ సంస్థకు చెల్లించి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కొనసాగుతుందని మంత్రి అన్నారు. సన్న బియ్యం పేద ప్రజలకు అందించడంలో ఐదు వేల కోట్లు ఖర్చు బారమైన ప్రభుత్వం వెనుకాడకుండా ముఖ్యమంత్రి తినే సన్నబియ్యం పేద ప్రజలు కూడా తినాలని దేశం లో ఎక్కడ లేని విధంగా ఆలోచించి మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి అందిస్తున్నారని ఆయన చెప్పారు. సొరంగంలో జరిగిన ప్రమాద ఘటన తో పనులు కొంత ఆలస్యమైనా పూర్తిచేసుకుని ఈ ప్రాంతానికి సాగు, త్రాగునీరు అందించే బాధ్యత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని మంత్రి గుర్తు చేశారు. విద్యుత్ భారం కాకుండానే శ్రీశైల సొరంగ మార్గం పూర్తిచేసుకుని గ్రావిటీ ద్వారా సాగు త్రాగునీరు అందించేందుకే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేవరకొండ నియోజకవర్గం కొడంగల్ మాదిరిగా దత్తత తీసుకొని అభివృద్ధి చేసేందుకు తాము ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు మంత్రి చెప్పారు. పేద ప్రజలు విద్యకు దగ్గర కావడానికి 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ప్రారంభించుకొని పేదవారికి నాణ్యమైన విద్యను అందించేందుకే ముఖ్యమంత్రి ముందుకెళ్తున్నట్లు మంత్రి చెప్పారు. ఈ నియోజకవర్గంలో గతంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధి తప్ప మళ్ళీ రేవంత్ రెడ్డి ఆయంలోనే నియోజకవర్గ అన్ని రంగాల అభివృద్ధి చెందుతుందని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. మంత్రి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ముక్కల మాల వెంకటయ్య గౌడ్, జాల నరసింహారెడ్డి, ఏవి రెడ్డి, ఎండి యూనిస్, పొన్నబోయిన సైదులు తదితరులు ఉన్నారు.

# 5 నెలల బాలుడును వదిలేసిన తల్లి

### కుటుంబ కలహాల విభేదాలతో దూరంగా ఉంటున్న భార్యాభర్తలు

### బాలుడు ఉంటే ఎవరు పని ఇవ్వడం లేదని వదిలేసిన తల్లి

### నాటకీయ పరిణామాల మధ్య కొడుకు వద్దకు చేరుకున్న తల్లి





దేవరకొండ డిసెంబర్ 04 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలో నాటకీయ పరిణామాల మధ్య బాలుడిని వదిలేసిన తల్లి మళ్ళీ బాలుడి వద్దకే చేరడంతో కథ సుఖాంతం అయింది. పోలీస్,ఐసిడిఎస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలో స్థానిక హనుమాన్ నగర్ ఎక్స్ రోడ్ వద్ద అటవీ శాఖ అధికారులు టీ తాగడానికి వారి వాహనాన్ని నిలిపిన కొద్దిసేపటికి వాహనంలో బాలుడిని చూసి అధికారులు ఒక్కసారిగా కంగుతిన్నారు. సమీప వారిని అడగగా బాలుడు ఎవరికి సంబంధించిన వాడు కాకపోవడంతో అటవీశాఖ అధికారులు వెంటనే ఐసిడిఎస్ పోలీసు వారికి సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు బాలుడిని పోలీస్ స్టేషన్కు ఐసిడిఎస్ వారి సహకారంతో తీసుకెళ్లగా పోలీస్ స్టేషన్ తీసుకెళ్లిన కొద్దిసేపటికి బాలుడిని వదిలేసిన తల్లి పోలీస్ స్టేషన్ కి వచ్చింది. ఈ విషయమై ఆమెను ప్రశ్నించగా తనది నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం రాయపాక గ్రామానికి చెందిన మందారపు దుర్గాభవాని తండ్రి వీరయ్య అని తెలిపింది. అంతేకాకుండా సూర్యాపేట జిల్లా సోలిపేట్ గ్రామానికి చెందిన చెరుకు సంతోష్ అనే వ్యక్తితో గత రెండు సంవత్సరాల క్రితమే వివాహం జరిగింది. వివాహం జరిగిన కొంతకాలానికి ఆగస్టు 01 తేదీ న బాబు జన్మించడంతో గత మూడు నెలల క్రితమే వారి అత్తగారింట్లో పురుడు కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం తన సొంత గ్రామానికి దుర్గాభవాని వచ్చింది. ఇలా కొంతకాలం వారి మధ్య దూరం జరగడంతో మానసికంగా వారిద్దరి మధ్య గొడవలు నిత్యం జరిగేవని వాటి వల్ల తాము దూరంగా ఉంటున్నామని తెలిపింది. తనకాలపై తను నిలబడాలన్న ఆలోచనతో ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె ఎక్కడికి వెళ్ళినా బాబు ఉన్నాడని ఆమెకు పని ఇవ్వడం లేదని ఎలాగైనా బాబును ఎక్కడో ఒక చోట వదిలేయాలి అన్న ఉద్దేశంతో దేవరకొండ పట్టణంలో గురువారం నాడు సాయంత్రం సమయంలో అటవీశాఖ అధికారుల వాహనంలో బాబును వదిలేసినట్లు ఆమె స్వయంగా ఒప్పుకున్నారు. అక్కడ జరిగే పరిస్థితులను కూడా ఆమె స్వయంగా అక్కడే ఉండి చూసి బాలుడు ఏడవడంతో ఒక్కసారిగా కన్నీటి పర్యంతమై పోలీస్ స్టేషన్ కి వచ్చానని ఆమె తెలిపారు. ఇదంతా నాటకీయ పరిణామాల్లో జరగడం పోలీస్ వారు ఐసిడిఎస్ అధికారులు సమన్వయంతో అందుబాటులో ఉండి బాలుడికి రక్షణగా తల్లికి నచ్చజెప్పి వారి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడడంతో కథ సుఖాంతం అయింది. ప్రస్తుతం తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఐసిడిఎస్ అధికారుల సంరక్షణలో పోలీసు వారు సహకారంతో క్షేమంగా ఉన్నారు.

## స్టూడెంట్ ఐడీ కార్డు ఉందా..? రైలు టికెట్లపై 70 శాతం అదిరే డిస్కౌంట్.. పొందండిలా..!




తెలుగు రాష్ట్రాలతో పాటు అన్ని రాష్ట్రాల్లో బస్‌పాస్ ద్వారా విద్యార్థులకు రాయితీపై ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉంది. ఇక పరీక్షల సమయాల్లో విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నారు. ఇక రైళ్లల్లో కూడా విద్యార్థులకు ఇలాంటి సౌకర్యం అందుబాటులో ఉంది. అవును..ప్రయాణికులు సౌకర్యవంతంగా, సురక్షితంగా ప్రయాణించేందుకు రైల్వేశాఖ అనేక సదుపాయాలు కల్పిస్తోంది. కానీ రైల్వేశాఖ అందిస్తున్న సదుపాయాల గురించి చాలామందికి అవగాహన ఉండదు. దీంతో అర్హత ఉండి కూడా వాటిని ఉపయోగించుకోలేకపోతుంటారు. విద్యార్థులకు బస్సుల్లో రాయితీపై ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉండటం అందరికీ తెలిసిందే. స్టూడెంట్ బస్ పాస్ ద్వారా తక్కువ ధరకే ప్రయాణం చేయొచ్చు. ఇక రైళ్లల్లో కూడా విద్యార్థులకు రాయితీతో కూడిన ప్రయాణం ఉందని మీకు తెలుసా..? రైళ్లల్లో వృద్ధులు, అంగవైకల్యం ఉన్నవారికి టికెట్లపై రాయితీ ఉన్న విషయం తెలిసిందే. కానీ విద్యార్థులు కూడా టికెట్ల ధరలపై డిస్కౌంట్ పొందే సదుపాయం అమల్లోకి ఉంది.75 శాతం వరకు రాయితీరైల్వేశాఖ రూల్స్ ప్రకారం.. స్కూల్ లేదా కాలేజ్ విద్యార్థులు ట్రైన్ ద్వారా ప్రయాణం చేస్తే 50 నుంచి 75 శాతం వరకు డిస్కౌంట్ వస్తుంది. కానీ ఐఆర్‌సీటీసీ యాప్ లేదా ఇతర ఫ్లాట్‌ఫామ్‌ల ద్వారా ఆన్‌లైన్‌లో టికెట్ బుక్ చేసుకుంటే డిస్కౌంట్ రాదు. 12 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉన్న స్కూల్, కాలేజ్ స్టూడెంట్స్ రైల్వే స్టేషన్ బుకింగ్ కౌంటర్‌కి వెళ్లి తీసుకునే టికెట్లపై డిస్కౌంట్ లభిస్తుంది. జనరల్ కేటగిరీ విద్యార్థులు 50 శాతం వరకు, ఎస్సీ, ఎస్టీ కేటగిరీ విద్యార్థులు 75 శాతం వరకు తమ టికెట్‌పై డిస్కౌంట్ పొందుతారు.ఇది అందించాల్సిందే..టికెట్ కౌంటర్ దగ్గరికి వెళ్లి స్టూడెంట్ ఐడీ కార్డు సమర్పిస్తే డిస్కౌంట్ లభిస్తుంది. సెకండ్, స్లీపర్ క్లాస్ టికెట్లకు మాత్రమే ఇది వస్తుంది. ఏసీ క్లాస్ ప్రయణానికి ఇవ్వరు. విద్యార్థులు స్టడీ రీత్యా వివిధ ప్రాంతాలకు తిరగాల్సి ఉంటుంది. అందువల్ల రైల్వేశాఖ ఈ సదుపాయం కల్పించింది. ఇది ఎప్పటినుంచో అందుబాటులో ఉన్నా.. చాలామందికి తెలియక ఉపయోగించుకోలేకపోతున్నారు. బస్సుల్లో బస్ పాస్ తరహాలోనే రైల్వేశాఖ ఇలా రాయితీ ఇస్తోంది. మీరు విద్యార్థి అయి ఐడీ కార్డు కలిగి ఉంటే ఈ డిస్కౌంట్ పొందండి.తెలుగు రాష్ట్రాలతో పాటు అన్ని రాష్ట్రాల్లో బస్‌పాస్ ద్వారా విద్యార్థులకు రాయితీపై ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉంది. ఇక పరీక్షల సమయాల్లో విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నారు. ఇక రైళ్లల్లో కూడా విద్యార్థులకు ఇలాంటి సౌకర్యం అందుబాటులో ఉంది. అవును..ప్రయాణికులు సౌకర్యవంతంగా, సురక్షితంగా ప్రయాణించేందుకు రైల్వేశాఖ అనేక సదుపాయాలు కల్పిస్తోంది. కానీ రైల్వేశాఖ అందిస్తున్న సదుపాయాల గురించి చాలామందికి అవగాహన ఉండదు. దీంతో అర్హత ఉండి కూడా వాటిని

ఉపయోగించుకోలేకపోతుంటారు. విద్యార్థులకు బస్సుల్లో రాయితీపై ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉండటం అందరికీ తెలిసిందే. స్టూడెంట్ బస్ పాస్ ద్వారా తక్కువ ధరకే ప్రయాణం చేయొచ్చు. ఇక రైళ్లల్లో కూడా విద్యార్థులకు రాయితీతో కూడిన ప్రయాణం ఉందని మీకు తెలుసా..? రైళ్లల్లో వృద్ధులు, అంగవైకల్యం ఉన్నవారికి టికెట్లపై రాయితీ ఉన్న విషయం తెలిసిందే. కానీ విద్యార్థులు కూడా టికెట్ల ధరలపై డిస్కౌంట్ పొందే సదుపాయం అమల్లోకి ఉంది.75 శాతం వరకు రాయితీరైల్వేశాఖ రూల్స్ ప్రకారం.. స్కూల్ లేదా కాలేజ్ విద్యార్థులు ట్రైన్ ద్వారా ప్రయాణం చేస్తే 50 నుంచి 75 శాతం వరకు డిస్కౌంట్ వస్తుంది. కానీ ఐఆర్‌సీటీసీ యాప్ లేదా ఇతర ఫ్లాట్‌ఫామ్‌ల ద్వారా ఆన్‌లైన్‌లో టికెట్ బుక్ చేసుకుంటే డిస్కౌంట్ రాదు. 12 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉన్న స్కూల్, కాలేజ్ స్టూడెంట్స్ రైల్వే స్టేషన్ బుకింగ్ కౌంటర్‌కి వెళ్లి తీసుకునే టికెట్లపై డిస్కౌంట్ లభిస్తుంది. జనరల్ కేటగిరీ విద్యార్థులు 50 శాతం వరకు, ఎస్సీ, ఎస్టీ కేటగిరీ విద్యార్థులు 75 శాతం వరకు తమ టికెట్‌పై డిస్కౌంట్ పొందుతారు.ఇది అందించాల్సిందే..టికెట్ కౌంటర్ దగ్గరికి వెళ్లి స్టూడెంట్ ఐడీ కార్డు సమర్పిస్తే డిస్కౌంట్ లభిస్తుంది. సెకండ్, స్లీపర్ క్లాస్ టికెట్లకు మాత్రమే ఇది వస్తుంది. ఏసీ క్లాస్ ప్రయణానికి ఇవ్వరు. విద్యార్థులు స్టడీ రీత్యా వివిధ ప్రాంతాలకు తిరగాల్సి ఉంటుంది. అందువల్ల రైల్వేశాఖ ఈ సదుపాయం కల్పించింది. ఇది ఎప్పటినుంచో అందుబాటులో ఉన్నా.. చాలామందికి తెలియక ఉపయోగించుకోలేకపోతున్నారు. బస్సుల్లో బస్ పాస్ తరహాలోనే రైల్వేశాఖ ఇలా రాయితీ ఇస్తోంది. మీరు విద్యార్థి అయి ఐడీ కార్డు కలిగి ఉంటే ఈ డిస్కౌంట్ పొందండి



## ఘనంగా దత్త జయంతి వేడుకలు..

## పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్....

### రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్.

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ లోగల నేతాజీనగర్ లో శ్రీశ్రీశ్రీ దత్త జయంతి ని పురస్కరించుకుని శ్రీసాయి బృందావన క్షేత్రంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దత్త జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ . ఆలయ పండితులు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని, రాగం అనిరుధ్ యాదవ్ ని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కార్పొరేటర్ సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బాబా వారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం దత్తాత్రేయ జయంతి వేడుకల్లో భాగంగా అభిషేకాలు, గణపతి, నవగ్రహ, రుద్రహెూ మాలను నిర్వహించారు. రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దత్తాత్రేయడు అత్రి మహర్షికి జన్మించి ముని బాలకుడు అనిపించినా దత్త మహర్షికి ఉన్న జ్ఞానం అపారమని, సాక్షాత్తు శ్రీమన్నారాయణుడు అయినందు వల్ల గురువుగా భావిస్తామని అన్నారు. ప్రజలందరిపై ఆ గురుదత్త ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ పండితులు రాఘవేంద్ర శర్మ, రాష్ట్ర యువజన నాయకులు రాగం అభిషేక్ యాదవ్, రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక సంఘ అధ్యక్షులు భేరి రాంచందర్ యాదవ్, స్వరూప, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విజేత యూత్ నూతన కార్యవర్గ ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 4

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో విజేత యూత్ స్పోర్ట్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకోన్నారు. ఈ ఎన్నికలో అధ్యక్షులుగా మామిడాల నాగరాజు, ఉపాధ్యక్షులుగా ఏనుగు రాజారెడ్డి, కార్యదర్శిగా చిట్టెటి ప్రతాప్ రెడ్డి, కోశాధికారిగా చిట్టేటి రఘునందన్ రెడ్డిలను, కార్యవర్గ సభ్యులుగా ఎల్లాల నాగరాజు, గుండోజి నరేష్, వెంకట్ రెడ్డి రంజిత్, సంకోజి శేఖర్, బాలసాని సంతోష్ లను, ముఖ్య సలహాదారులుగా మంగళారపు ఆనంద్, ఎలేటి శ్రీనివాస్ రెడ్డి, గుర్రం మహేందర్, కోమటిరెడ్డి కృష్ణారెడ్డిలను ఎన్నుకున్నారు. అధ్యక్షులు నాగరాజ్ మాట్లాడుతూ... సభ్యుల సమన్వయముతో యూత్ అభివృధి చేస్తానని అన్నారు. నూతన కార్యవవర్గానికి యూత్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడెం రాములు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 04

చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నాకు అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తానని కోడెం రాములు ఒక ప్రకటనలో తెలియజేశారు. గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేసిన వ్యక్తి ఆపదంటే నేనున్నానని ముందుండే వ్యక్తి ఎంతోమంది యువ నాయకులను ప్రోత్సహించిన వ్యక్తి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఆశీస్సులతో తనకు సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం ఇస్తే గెలిచి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు.

## గ్రామ అభివృద్ధి ధ్యేయంగా గ్రామ

## ప్రజల సేవే లక్ష్యంగా వస్తున్న మద్దతు ఇవ్వండి

**గ్రామ అభివృద్ధి కోరుకునే వారందరూ మాతో కలిసి రావాలి - ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**

**రాజన్న ఆశీస్సులతో సిపిఐ మద్దతుతో గ్రామ అభివృద్ధికై మీ మద్దతుతో ముందడుగు.!**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణ పురం గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యం గా గ్రామంలో ఉన్న అనేక సమస్యల పరిష్కా రానికి రాజన్న ఆశీస్సులతో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ మన గ్రామ సర్పంచ్ అభ్యర్థు రాలిగా నామినేషన్ వేస్తున్నాను.నా నామి నేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ,సిపిఐ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతి నిధులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి మీ యొక్క పూర్తి మద్దతును తెలిపి గ్రామ సర్పంచ్ గా మమ్ములను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

## రయ్.. రయ్.. టోల్‌గేట్ వద్ద ఒక్క సెకన్ కూడా

## ఆగాల్సిన పనిలేదు.. ఫాస్టాగ్‌లో భారీ మార్పులు.. ఈ నెలలోనే..

కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఫాస్టాగ్‌కు సంబంధించి నూతన సంస్కరణలు తీసుకొచ్చింది. టోల్‌గేట్ల వద్ద వాహనదారులు ఆగాల్సిన అవసరం లేకుండా ఫాస్టాగ్‌లో ఆటోమేటిక్ పేమెంట్స్ జరిగేలా కొత్త టెక్నాలజీని తీసుకొస్తుంది. ఈ నెలలోనే దేశవ్యాప్తంగా దీనిని అమలు చేయనున్నారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన చేశారు. టోల్ ఛార్జీల చెల్లింపునకు సంబంధించిన త్వరలో కీలక మార్పులు తీసుకురానున్నట్లు స్పష్టం చేశారు. ఇప్పటివరకు టోల్ ఫీజు చెల్లించాలంటేటోల్ గేట్ల వద్ద క్యూలైన్‌లో ఉండాల్సి ఉంటుంది. ఫాస్టాగ్ ఉన్నా క్యూలైన్‌లో ఉంది స్కాన్ చేసేంతవరకు వేచి ఉండాల్సి ఉంటుంది. రద్దీ ఎక్కువగా ఉన్న సమయం, పండుగ సమయాల్లో టోల్ గేట్ల వద్ద వాహనదారులు బారులు తీసి ఉంటారు. ఈ సమయంలో టోల్‌గేట్‌ను దాటుకుని పోవాలంటే ఇంకా ఎక్కువ సమయం వెయిట్ చేయాలి. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు కేంద్రం ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా త్వరలో టోల్ ఛార్జీలను సులువుగా చెల్లించేందుకు ఎలక్ట్రానిక్ వ్యవస్థను తీసుకురానున్నట్లు నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. ఈ ఏడాదిలోగా దీనిని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఇది అందుబాటులోకి వస్తే ఇక టోల్‌గేట్ల వద్ద ఆగాల్సిన అసవరం ఉండదు. ఇప్పటివరకు టోల్ గేట్ దగ్గర వాహనం ఆపితే.. ఫాస్టాగ్ స్కాన్ అయ్యేంతవరకు వాహనం ఆగాలి.